క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న దృశ్యం

సంతబొమ్మాళి: గ్రామాల అభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని నౌపడ సర్పంచ్ పి.బృందాదేవి అన్నారు. గ్రామంలోని టెక్కలి వీధిలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులు గురువారం పరిశీలించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అలాగే వడ్డితాండ్ర, కొత్తూరులో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటా తాగునీటి కుళాయి పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పి.రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.సతీష్, హన్మురావు, పంచాయతీ కార్యదర్శి ఎస్.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీరుపై నిరసన



ర్యాలీ నిర్వహిస్తున్న రైతు సంఘ నాయకులు

టెక్కలి: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన రైతులు మోసపోతున్నారని కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ప్రసాదరావు దుయ్యబట్టారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులకు అన్యాయం జరిగిందంటూ నినాదాలు చేస్తూ పట్టణంలో గురువారం నిరసన ర్యాలీ చేపట్టారు. రైతులకు ఇస్తున్న సబ్సిడీలను తగ్గించేశారని, గిట్టుబాటు ధరల బాధ్యత ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్.షణ్ముఖరావు, పి.సాంబమూర్తి, ధర్మారావు, కె.ఎల్లయ్య, సుబ్రహ్మణ్యం, రమేష్, ప్రసాద్, వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

మందస: పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి టీటీడీ మాజీ జేఈవో రుంకు అప్పారావు ఆధ్వర్యంలో గురువారం భూమిపూజ చేశారు. పట్టణం మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేశాక విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు మండల ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మందస మేజరు పంచాయతీ సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ, సీహెచ్ లక్ష్మణమూర్తి, సంఘం సేవకుడు గిన్ని తిరుపతిరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి మోహనరావు, కోశాధికారి ఎరుమాకు తులసీదాసు, పిలక శ్రీనివాస్, మట్ట ధనరాజు, రట్టి లింగయ్య, జె.శాంతారావు, సంక మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి ఆసరా



వృద్ధురాలితో సీతయ్య ఫౌండేషన్ ప్రతినిధులు

కంచిలి: మండలంలోని యలమంచిపుట్టుగ గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని అనాథ వృద్ధురాలు యలమంచి నూకమ్మకు మండలంలోని సీతయ్య ఫౌండేషన్ సంఘ ప్రతినిధులు గురువారం ఆసరా కల్పించారు. ఎంఎస్‌పల్లి గ్రామంలో తిరుగుతుండడంతో ఎస్ఎంఎస్ ఫౌండేషన్ సభ్యుడు వినోద్ సీతయ్య ఫౌండేషన్‌కు సమాచారం అందజేశారు. దీంతో సంఘ సభ్యులు ఎంఎస్‌పల్లి చేరుకొని ఫౌండేషన్‌లో నూకమ్మను చేర్పించారు. అభాగ్యులకు ఆసరా కల్పిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులను పలువురు అభినందించారు.

గుండెపోటుతో వీఆర్వో మృతి

టెక్కలి రూరల్: టెక్కలి గ్రామ సచివాలయం-3 పరిధిలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న తమ్మినాన నాగేశ్వరరావు(52) గురువారం వేకువజామున గుండెపోటుతో మృతి చెందాడు. టెక్కలి రెవెన్యూశాఖలో 2019 నుంచి వీఆర్‌వోగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావు స్థానికంగా నివాసముంటున్నాడు. గురువారం వేకువజామున తన ఇంట్లో తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అయితే వైద్యులు అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహానికి తన సొంత గ్రామమైన వజ్రపుకొత్తూరు మండలం బెండి పంచాయతీ పరిధి సీతాపురం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య వనజ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

గడప గడపకూ మన ప్రభుత్వం నేడు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 1వ వార్డు మొగిలిపాడులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాలరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొనున్నట్లు వెల్లడించారు. అధికారులు, నాయకులు హాజరవ్వాలని కోరారు.

విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- బుసాభద్ర, బూరగాంలో గడప గడపకూ మన ప్రభుత్వం



కంచిలి: ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు

సోంపేట: రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని మాకన్నపురం సచివాలయం పరిధి బుసాభద్రలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసి వారి ముఖాల్లో చిరునవ్వు చూడడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అన్నారు. ప్రతీనెలా ఒకటో తేదీనే పింఛన్ అందజేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదన్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామాల్లోకే ప్రభుత్వ పాలన వచ్చిందని తెలియజేశారు. అనంతరం స్థానికుల సమస్యలను తెలుసుకొని పరిష్కార చర్యలు తీసుకున్నారు. సాంకేతిక కారణాలతో అర్హులకు సంక్షేమ పథకాలు అందకపోతే తెలియజేయాలని సూచించారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, సర్పంచ్ బతకల విశ్వనాథం, కో-ఆప్షన్ మెంబర్ వినోద్ చంద్ర పండా, ఎంపీటీసీ పొడుగు కామేష్, పార్టీ నాయకులు గోకర్ల ధర్మారావు, బతకల మోహనరావు, సకలాబత్తుల హరీష్, బీన ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.



సోంపేట: వృద్ధురాలితో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కంచిలి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని బూరగాం సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దాదాపుగా అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయం, మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్ మాష్టిల మంజు, ఎంపీటీసీ మడ్డు ఢిల్లమ్మ, పార్టీ నాయకులు డొక్కరి నారాయణరావు, బీన ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- శ్రీకృష్ణపురం, పాలతలగాంలో గడప గడపకూ మన ప్రభుత్వం



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులైనవారి ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తున్నాయని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పాలతలగాం పంచాయతీ శ్రీకృష్ణాపురం, పాలతలగాం గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత మూడున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేశారు. సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోతే తెలియజేయాలన్నారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని పరిష్కార చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, సర్పంచ్ నక్కిట్ల అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.సతీష్, పి.రామకృష్ణ, ఎన్.భీమారావు, ఎం.నాగభూషణరావు, పి.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో పంచాయతీల అభివృద్ధి

- జెడ్పీటీసీ దువ్వాడ వాణి



జెడ్పీటీసీ దువ్వాడ వాణి, ఎంపీపీ సరోజనమ్మను సన్మానిస్తున్న సర్పంచ్‌లు, నాయకులు

టెక్కలి: అందరి సమష్టి కృషితో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పంచాయతీలను మరింత అభివృద్ధి చేద్దామని జెడ్పీటీసీ దువ్వాడ వాణి పిలుపునిచ్చారు. పంచాయతీల సర్పంచ్‌లు ఎన్నికై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మండలంలోని సర్పంచ్‌లు, నాయకులతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సహకారంతో ఇప్పటికే పంచాయతీల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ విజయానికి సర్పంచ్‌లు మరింత కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ సరోజనమ్మ, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, సచివాలయాల కన్వీనర్ల ఇన్‌చార్జి ఎస్.మోహన్, సర్పంచ్‌లు జి.మోహన్‌రెడ్డి, ఎం.శంకర్, కె.కామేష్, వి.తవిటయ్య, ఎల్.సంజీవరావు, పి.రాకేష్, పి.మోహన్, ఎస్.బాలకృష్ణ, ఎస్.అప్పలస్వామి, నాయకులు జి.అప్పలరెడ్డి, బి.హరి, హెచ్.వెంకటేశ్వరరావు, బి.రామకృష్ణ, పి.శ్రీనివాస్, ఆర్.మురళి, జి.తేజా, బి.ఉదయ్, ఎ.రవి, డి.లోకేష్, డి.కామన్న, బి.భుజంగరావు, పి.రమణబాబు, పి.సుధాకర్, డి.పోలయ్య, అనంతయ్య, ఎల్.జగన్నాథం, బి.రాజేష్, హర్ష, బి.శ్రీను, ఎ.రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికతో అభివృద్ధి

- మంత్రి సీదిరి అప్పలరాజు



శుద్ధజల పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు: మండల కేంద్రం అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నామని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండల కేంద్రంలో రూ.13 లక్షలతో నిర్మించిన శుద్ధజల పథకాన్ని ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వజ్రపుకొత్తూరును తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చేసి చూపిస్తున్నామన్నారు. పథకం ద్వారా మండల పరిషత్, తహసీల్దార్, పోలీసుస్టేషన్, వెలుగు, పీహెచ్‌సీ, ఎంఈవో, ఉపాధి హామీ పథకం తదితర కార్యాలయాలకు మినరల్ వాటర్ నిరంతరాయంగా సరఫరా అవుతుందన్నారు. కార్యక్రమంలో పలాస నియోజకవర్గ పరిశీలకుడు సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు, పలాస- కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ వైస్ ఎంపీపీ వంక రాజు, పైల అప్పారావు, క్లస్టర్ ఇన్‌చార్జి దున్న బాలరాజు, నర్తు ప్రేమ్‌కుమార్, ఎం.భాస్కరరావు, కొర్రాయి గిరిబాబు, చింత హేమారావు, కాటకాన మల్లేశ్వరరావు, ఎ.గోవిందరావు తదితరుల పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేస్తాం



రైతులతో మాట్లాడుతున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: బారువ గ్రామం నుంచి కొండిరేవు వంతెన నిర్మాణానికి భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం అందజేసి న్యాయం చేయడానికి కృషి చేస్తామని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. మండలంలోని బారువ మేజర్ పంచాయతీలో రైతులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. కొండిరేవు వంతెన పూర్తయితే తీరప్రాంత గ్రామాల ప్రజలతో పాటు, బారువ గ్రామస్తులకు అధిక ప్రయోజనం చేకూరుతుందన్నారు. అనంతరం పొందర కుల కమ్యూనిటీ భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జేఈ ధనుంజయం, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, సర్పంచ్ యర్ర రజనీ, బూత్ కమిటీ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పార్టీ నాయకులు భువనేశ్వర్‌కుమార్ పాణిగ్రాహి, అమర లోకనాథం, కర్రి సత్యం తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ గురుప్రసాద్, తదితరులు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మండల రెవెన్యూ సిబ్బంది గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి తహసీల్దార్ గురుప్రసాద్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధి పంజావీధిలోని రెండు పోలింగ్ కేంద్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందన్నారు. పరిశీలనలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ మండపానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి తదితరులు

ఇచ్ఛాపురం: ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకట్‌రెడ్డి సౌజన్యంతో గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ మండపం నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. ఆలయం సింహద్వారా వద్ద మండపం నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, సంతోష్ దంపతులు, వాణిజ్యవిభాగం కన్వీనర్ తాడి ఆదిరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల సమయం నాటికి నిర్మాణం పూర్తి చేయనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం



కంచిలి: వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

సోంపేట: పట్టణంలోని పెద్ద కోమటి వీధి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాలిబందు, చంద్రశేఖర్, జిల్లా, రాష్ట్ర బాధ్యులు రమేష్ పాణిగ్రాహి, సోమేశ్, మాధవరావు, వేణుగోపాల్, శ్రీనివాసరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకరరావు, తారకేశ్వరరావు, రాష్ట్ర సహాధ్యక్షుడు నగిరి శరత్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు దుద్ది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మోసం చేశాడని ఫిర్యాదు

- వ్యక్తి అరెస్టు

మందస: మండలంలోని జిల్లుండ గ్రామానికి చెందిన కుణితి బాలకృష్ణ తనను నమ్మించి మోసం చేశాడని ఒక మహిళ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేసింది. పలాస మండలంలోని రెంటికోట గ్రామానికి చెందిన సదరు మహిళ తాపీమేస్త్రిగా, వలంటీర్‌గా పనిచేస్తున్న బాలకృష్ణ వద్ద కొంత కాలం కూలీగా పని చేసింది. ఈ తరుణంలో బాలకృష్ణ నమ్మించి మోసం చేశాడని, ప్రస్తుతం తాను గర్భవతినని ఫిర్యాదులో పేర్కొంది. బాలకృష్ణపై అట్రాసిటీ, చీటింగ్ కేసులు నమోదు చేసి, కాశీబుగ్గ డీఎస్పీ ఎం.శివరామరెడ్డి అరెస్టు చేసినట్లు ఎస్ఐ వై.రవికుమార్ తెలియజేశారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

కోటబొమ్మాళి: స్థానిక 33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏడీ విష్ణుమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సబ్‌స్టేషన్ పరిధిలోని కోటబొమ్మాళి టౌన్, కొత్తపేట, కిష్టుపురం, పాకివలస, చిన్నసాన, జియ్యన్నపేట, చీపుర్లపాడు, జర్జంగి, కస్తూరిపాడు, తర్లిపేట, పొడుగుపాడు, కన్నేవలస, శ్రీపురం గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

'రాజీతో కేసులు పరిష్కరించుకోవాలి'

టెక్కలి: రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకునేందుకు ప్రాధాన్యమివ్వాలని సీనియర్ సివిల్ జడ్జి టి.హరిత గురువారం ఒక ప్రకటనలో సూచించారు. ఈనెల 11వ తేదీన కోర్టు ఆవరణలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌పై కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు.

అందుబాటులో కంపోస్టు ఎరువు

పలాస: రైతులకు కంపోస్టు ఎరువు అందుబాటులో ఉందని అల్లుకోల సర్పంచి దువ్వాడ వామాక్షి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎరువును కొనుగోలు చేసి సేంద్రియ వ్యవసాయానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఒక కిలో ఎరువు రూ.10లకు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎరువు అవసరమైన రైతులు గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలన్నారు.

నేత్రపర్వంగా సుదర్శన హోమం



సుదర్శన హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

కవిటి: మండలంలోని బెజ్జిపుట్టుగలో వెలసిన శ్రీదేవీ, భూదేవీ సమేత చక్రధరపెరుమాళ్ల స్వామి ఆలయంలో గురువారం సుదర్శన హోమాన్ని సింహాచలం దేవస్థానానికి చెందిన వేదపండితులతో ఆగమశాస్త్ర సాంప్రదాయంలో నేత్రపర్వంగా నిర్వహించారు. స్వామివారికి నవ కలశారాధన అభిషేకాలు, అనంతరం ఏకాహం భజన కాలక్షేపం, అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సదుపాయాల కల్పనకు పెద్దపీట



చండిపుట్టుగలో పిరియా సాయిరాజ్‌తో పార్టీ నాయకులు

- పిరియా సాయిరాజ్

కవిటి: మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని రాజపురం పంచా యతీ చండిపుట్టుగలో మండల పరిషత్ అభివృద్ధి నిధులు రూ.2 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. కార్య క్రమంలో ఏపీ జీఅండ్‌బీ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ పి.నేతాజీ, ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబూరావు, వైస్ చైర్మన్ వై.సీలయ్య, మండల అగ్రి కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ దువ్వు కృష్ణారెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణారౌళో, పీఏసీఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చేప పిల్లలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సరోజనమ్మ, తదితరులు

టెక్కలి: మత్స్యకారుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ సూచించారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక జగన్నాథ మత్స్యకార సొసైటీ సభ్యులకు చేప పిల్లలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆక్వా రంగం అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ గొండేల సుజాత, కో-ఆప్షన్ సభ్యుడు హేరంబో, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు గోపినాథ్ బెహరా, కార్యదర్శి దుర్యోధన, స్థానిక నాయకులు బసవల రమేష్, ఆట్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే కుష్టు నివారణ



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

వజ్రపుకొత్తూరు రూరల్: అవగాహనతోనే కుష్టు నివారణ సాధ్యమని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కనిష్క అన్నారు. మండలంలోని నువ్వలరేవులో లెప్రసీపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి లక్షణాలను తొలి దశలోనే గుర్తించి, పూర్తి వైద్యం అందిస్తే నయం చేయవచ్చన్నారు. చర్మ సమస్యలపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని పేర్కొన్నారు. చర్మంపై మచ్చలు ఏర్పడిన వారు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్.చక్రధర్, సిబ్బంది కృష్ణవేణి, లక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.